IN THE COURT OF THE 2nd ADDITIONAL DISTRICT JUDGE:: GUNTUR.
OS. NO. 379/2016

BETWEEN:
CHUNDURU RADHA KRISHNA MURTHY AND ANOTHER ... PLANITIFFS
AND
KOMMINENI PURNACHANDRA RAO AND OTHERS ... DEFENDANTS
TO,
2nd Defendant Address:
Katragadda Bharathi Devi,
W/o. K.Sriharsha, R/o. Door No. 103-35, Uda Cpmplex, Sravani Apartments, Saroor Nagar, Hyderabad, Telangana State.

పై నెంబరు దావాని వాదులు, ప్రతివాదులు పై Partition కొరకు పై కోర్టులో దాఖలు చెయ్యగా, సదరు కోర్టు వారు పై దావా విషయములు తెలియజేయుట కొరకు మీకు సమనులును పేపర్ పబ్లికేషన్ ద్వారా మీ నోటీసు నిమిత్తం ది.15-07-2024 కి వాయిదా వేసినారు. కనుక మీరు ది.15-07-2024 తేదీ నాడు ఉదయం 10.30 ని॥ల నుండి పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని మీ ప్లీడరుగారి ద్వారా గాని హాజరు అయి మీకు గల అక్షేపణలను తెలుపుకోవలసినది. లేని ఎడల మీ పరోక్షమున పై నెంబరు కేసు తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు తెలియజేయటమైనది.
వాయిదా తేదీ.15-07-2024.

జి.రామకృష్ణ
వాదులు తరపు న్యాయవాది,
అడ్వకేట్, మంగళగిరి.

IN THE COURT OF THE HON'BLE VII ADDL. DISTRICT JUDGE CUM FAMILY JUDGE, ELURU DIST. A.P.
F.C.O.P. 33/2024

Between:
Chenna Sasi Kumari ...Petitioner
AND
Chenna (vuchula) Santhi Priya and one other ... Respondents
To,
Yarragunta Adarsh Babu, S/O. Yarragunta Venkateswarulu, Hindu, age: 40 years, Residing at: Quarter number no: B-99, FCI Fertilizers City, Ramagundam, Peddapalli, Telangana State.-505208
...Respondent No.2

పై నెంబరు F.C.O.P గ్రంధములో శ్రీ కోర్టువారు రెస్పాండెంటు నెం.2 గారి హాజరు నిమిత్తం పలుమార్లు నోటీసులు ఆర్డరు వేసినప్పటికీ మీరు తీసుకొనక కాలయాపన చేసినందున మీ యొక్క హాజరు నిమిత్తం ది. 12.07.2024వ తేదిన ఉదయం గం? 10.30 ని లకు వాయిదా వేసియున్నారు.
కావున మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కాని యెడల మీ పరోక్షమున పై నెంబరు FCOP33/24 గ్రంధము పరిష్కరించబడునని తెలియచేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం//

K. YASHWANTH
Advocate,
D.No: 6-12, Panja Street,
Near Co-operative Bank,
Sanivarapupeta, ELURU, Eluru Dt.,
Cell: 6281882245, 7660870836

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, తాడేపల్లిగూడెం
H.M.O.P. 128/2023

మధ్య
ప్రత్తి @ దేవ నాగ జ్యోతి, W/o.ప్రత్తి రాఘవరావు D/o.దేవ నరసింహారావు, వయస్సు 29 సం, స్త్రీ, గృహిణి, R/o.డోర్ నెం.1-115, జగన్నాథపురం, తాడేపల్లిగూడెం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా -534145 ...పిటీషనరు
Vs
ప్రత్తి రాఘవరావు, S/o.ప్రత్తి నాగేశ్వరరావు, హిందూ, మేల్, వయస్సు 33 సం., ప్రైవేటు ఉద్యోగి, R/o.డోర్ నెం. 5-5, రేషన్ దుకాణం వద్ద, పంజాబ్ నేషనల్ బ్యాంకు సమీపంలో, కొంపల్లి, హైదరాబాద్, తెలంగాణ - సెల్ 7396052949, 70959 00321 ...రెస్పాండెంట్

పిటీషనరు తరఫు వేసిన పత్రికా ప్రకటన
U/ఆర్డర్ 5 రూలు 20 సీపీసీ ప్రకారం
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

పై నంబరు H.M.O.P.లో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు నుండి H.M.O.P. సమన్లు పంపినా మీరు అందుకోనందున సదరు నోటీసు సబ్స్టిట్యూట్ సర్వీసు నిమిత్తం ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. కావున మీరు ది.18-07-2024 తేదీ ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి సమాధానం తెల్పవలెను. లేనియెడల మీపై కోర్టు వారు పరోక్షమున తీర్మానం చేసి తదుపరి ఉత్తర్వులు జారీ చేయుదురు అని యిందుమూలంగా తెలియజేయడమైనది.

శిరిగినీడి విజయకృష్ణ
అడ్వకేటు అండ్ నోటరీ,
తాడేపల్లిగూడెం — మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్
Dt.4-07-2024 — తాడేపల్లిగూడెం.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA No: 342/2020
In
O.S.No : 34/2012

దర్మవరపు కుసుమకుమారి .... పిటీషనర్
V/s
ధర్మవరపు వెంకటసుబ్బమ్మ (died) & ఇతరులు ..... రెస్పాడెంట్స్

ప్రకటన

టు:
R8) సిహెచ్.లక్ష్మీరత్నం,
W/o రామచంద్రరావు హౌస్ నెంబర్ : 5-55/5, S.204, సందీపుని రెసిడెన్సీ, రోడ్ నెంబర్: 3, OPP : ఉప్పల్ బస్ డిపో, బుద్ధ నగర్, హైదరాబాద్, తెలంగాణా రాష్ట్రం.
R9) సిహెచ్. ధనలక్ష్మీ W/o కామేశ్వరరావు, టీచర్, హౌస్ నెంబర్ : 11-7-421/1079, సంతోష్ నగర్, 8 హౌసెస్ స్ట్రీట్ కాలని, రామగుండం, 505 211, కరీంనగర్ జిల్లా, (Old), పెద్దపల్లి జిల్లా (New), తెలంగాణా రాష్ట్రం.

పై దావాలో మిమ్మల్ని సి.పి.సి. ఆర్డ రు-1, రూల్ -10 ప్రకారం 8 మరియు 9 ప్రతివాదులుగా చేర్చుమని దాఖలు చేసిన పై నంబరు పిటీషన్ లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు దురుద్దేశ్యపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపు చున్నందువలన మీకు పై పిటీషన్ లో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ పిటీషన్‌ను తేది.26-07-2024 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయముగా గాని వకీలు ద్వారాగాని హాజరయి పై పిటిషన్ లో మీ అక్షేపణలను తెలియజేయవలెను. లేని ఏడల పై పిటిషన్ ను మీ పరోక్షమందు తీర్మానించదరని తెలియ జేయడమయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //
వజ్రాల అంజిరెడ్డి,
బి.యస్.సి., బి.యల్.,
పిటీషనర్ తరుపు న్యాయవాది

మన బొగ్గు మనకే...

- ప్రయివేటీకరించే అధికారం మోడీకి ఎక్కడిది?
- దాని వల్ల ప్రజలపై తీవ్రమైన భారం
- బొగ్గు బ్లాకులను నేరుగా సింగరేణికే కేటాయించాలి
- వేలం పాటను కేంద్రం రద్దు చేయాలి
- అవసరమైతే రాష్ట్ర బంద్ : వామపక్ష నేతలు
- హైదరాబాద్‌లో సింగరేణి భవన్ వద్ద ధర్నా

ధర్నా చేస్తున్న వామపక్ష నేతలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బొగ్గు గనుల వేలం పాటను రద్దు చేయాలని వామపక్ష పార్టీలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. నేరుగా సింగరేణికే కేటాయించాలని కోరాయి. కార్పొరేట్ దొంగలతో ప్రధాని కుమ్మక్కయ్యారని విమర్శించాయి. దేశ సంపద, సహజ వనరులను ప్రయివేటు శక్తులకు కట్టబెడుతున్నారని చెప్పాయి. ప్రభుత్వరంగంలోని సింగరేణి బొగ్గును ప్రయివేటీకరించే అధికారం మోడీకి ఎక్కడిదని ప్రశ్నించాయి. సింగరేణి బొగ్గు సింగరేణికే దక్కాలని డిమాండ్ చేశాయి. బొగ్గు గనుల వేలంపాటను రద్దు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను నిర్వహించాయి. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ వద్ద ధర్నా నిర్వహించాయి. 'సింగరేణి బొగ్గు గనులను సింగ రేణి కే టాయించాలి, మోడీ డౌన్..డౌన్, ప్రయివేటీకరణ విధానాలు నశించాలి'అంటూ పెద్దఎత్తున నినాదాలు చేయడంతోపాటు ప్లకార్డుల ను ప్రదర్శించారు.

కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలి : కూనంనేని

ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షన్నర మందికి ఉపాధి కల్పించే సింగరేణిని మోడీ ప్రభుత్వం ప్రయివేటుపరం చేయడం దుర్మార్గమన్నారు. ప్రయివేటుపరమైతే ప్రజలపై తీవ్రమైన భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాలను నిర్మిస్తామని చెప్పారు. అవసరమైతే రాష్ట్రబంద్‌కు పిలుపునిస్తామన్నారు. ఎంఎంఆర్‌డిఎ చట్టాన్ని 2015లో కేంద్రం తెచ్చినపుడు కెసిఆర్ సమర్థించారని గుర్తు చేశారు. ఇప్పుడు సింగరేణికి నష్టం కలుగుతుందంటూ గుండెలు బాదుకుంటున్నారని అన్నారు. బొగ్గుబ్లాకులను సింగరేణికే ఇవ్వాలంటూ మోడీకి సిఎం రేవంత్‌రెడ్డి వినతిపత్రం అందజేశారని చెప్పారు. దరఖాస్తులతో మోడీ లొంగబోడనీ, కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ఉద్యమించాలని సూచించారు. వేలం పాటలో పాల్గొనొద్దని, గనుల వద్దకు ప్రయివేటు వ్యక్తులు ఎవరొస్తారో చూద్దామని, అడ్డుకుందామని అన్నారు. సింగరేణిని కాపాడే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు.

సింగరేణి పరిరక్షణకు సమరశీల ఉద్యమం : డిజి

సింగరేణి గనుల విషయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అబద్ధాలు మాట్లాడుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నరసింహారావు విమర్శించారు. ప్రయివేటీకరణ చేయబోమంటూనే కొత్త బ్లాకులను వేలం వేస్తున్నారని అన్నారు. ఇక్కడి గనులను ప్రయివేటీకరిస్తూ విద్యుత్ ఉత్పత్తి కోసం బొగ్గును విదేశాల నుంచి ఎక్కువ ధరకు దిగుమతి చేసుకోవాలని కేంద్రం చెప్తున్నదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలంపాటకు వ్యతిరేకంగా ఉండాల్సిందిపోయి అందులో పాల్గొనడం సరైంది కాదన్నారు. ప్రజలను సమీకరించి కేంద్రంపై పోరాడాలని పిలుపునిచ్చారు. సింగరేణిని కాపాడుకునేందుకు సమరశీల పోరాటాలను నిర్మిస్తామని చెప్పారు. ఉద్యమాలే మార్గమని, కార్మికులు, రైతులు, ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు.

వేలంలో సింగరేణి పాల్గొనొద్దు : గుమ్మడి నర్సయ్య

బొగ్గు గనుల వేలంలో సింగరేణి సంస్థ పాల్గొనొద్దని సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కోరారు. సింగరేణి గనులను ప్రయివేటీకరించి ఆ సంస్థ మనుగడ లేకుండా చేయాలని కేంద్రం కుట్ర పన్నుతోందని విమర్శించారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు జెవి చలపతిరావు, సాదినేని వెంకటేశ్వరరావు, ఎస్‌యుసిఐ (సి) నాయకులు ధర్మతేజ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్నదని విమర్శించారు. అందులో భాగంగానే సింగరేణి బొగ్గుగనులను ప్రయివేటీకరిస్తున్నదని చెప్పారు. సింగరేణి పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలనీ, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి సాగర్, పి ఆశయ్య, భూపాల్, ఎం శ్రీనివాస్ (సిపిఎం), పశ్యపద్మ, ఇటి నరసింహ, ఎండి యూసుఫ్, చాయా దేవి (సిపిఐ), కెవిఎస్ ప్రదీప్, ఎస్ నాగేశ్వరరావు (మాస్‌లైన్), అరుణ, పి మహేష్, సంధ్య, అనురాధ (న్యూడెమోక్రసీ) తదితరులు పాల్గొన్నారు.

సిఎం రేవంత్ ఇంటి ముట్టడికి అంగన్‌వాడీల యత్నం

- కొడంగల్ బస్టాండ్‌లో పోలీసుల అడ్డగింపు
- రోడ్డుపై బైఠాయింపు
- అంగన్‌వాడీలకు నష్టం కలిగించే జీవో 10ని రద్దు చేయాలి
- అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అంగన్‌వాడీలకు నష్టం చేకూర్చే జిఒ నెం.10 వెంటనే రద్దు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలంటూ అంగన్‌వాడీలు పెద్దఎత్తున కొడంగల్‌లోని సిఎం రేవంత్‌రెడ్డి ఇంటికి ముట్టడికి ప్రయత్నించగా.. ఉద్రిక్తతకు దారితీసింది. శుక్రవారం కొడంగల్‌లోని సిఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పిలుపునివ్వగా.. కొడంగల్ నియోజకవర్గంతో పాటు, పరిగి, వికారాబాద్, తాండూర్, నారాయణపేట ప్రాంతాల నుంచి పెద్దఎత్తున అంగన్‌వాడీలు తరలివచ్చారు. వందలాది మంది అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు కొడంగల్ బస్టాండ్ నుంచి సిఎం ఇంటి ముట్టడికి వెళుతుండగా.. పోలీసులు బస్టాండ్‌లోనే వారిని అడ్డగించారు. వారిని అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా అంగన్వాడీలు, సిఐటియు నాయకులు పోలీసులను ప్రతిఘటించి బస్టాండ్ ఎదుట రోడ్డుపై బైఠాయించారు. రాస్తారోకో జరిగింది. రాస్తారోకో విరమించాలని పోలీసులు కోరగా.. సమస్యలు పరిష్కారమయ్యే వరకు కదిలేదిలేదని తేల్చిచెప్పారు. 'కాడ' ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి అక్కడికి వచ్చి.. "మీ సమస్య చెప్పండి.. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తాను.. రాస్తారోకో విరమించాలి" అని విజ్ఞప్తి చేశారు. వారు ఆయనకు వినతిపత్రం అందజేశారు. కానీ, ఆందోళన కొనసాగించడంతో పోలీసులు అంగన్‌వాడీ టీచర్లను అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా.. తోపులాట జరిగింది. ఈ క్రమంలోనే అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, సిఐటియు వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య, శ్రీనివాస్, బుగ్గప్ప, నరసమ్మను అరెస్టు చేసి బోంరాస్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తోపులాటలో జయలక్ష్మి, నర్సమ్మ తదితరులకు గాయాలయ్యాయి. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలంటూ అంగన్‌వాడీలు పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు నష్టం కలిగించే జిఒ నెంబర్ 10ని రద్దు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్స్‌కు రూ. రెండు లక్షలు, హెల్పర్స్‌కు రూ.లక్ష పెంచుతూ కొత్త జిఒను జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు అత్యంత తక్కువ డబ్బులు చెల్లించి, జులై 24 తర్వాత ఇంటికి పంపించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం టీచర్స్‌కు రూ. రెండు లక్షలు, హెల్పర్స్‌కు రూ.లక్ష చెల్లించాలని, విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలన్నారు.

రాష్ట్రంలో 65 ఏళ్లు పూర్తయిన అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సుమారు 10 వేల మంది పని చేస్తున్నారన్నారు. సమస్యల పరిష్కారంతోపాటు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పెంచాలని 2023 సెప్టెంబర్‌లో అంగన్‌వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారని గుర్తు చేశారు. దాంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్స్‌కు పెన్షన్, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీ ఉద్యోగుల స్థితిగతులు, గతంలో జరిగిన సమ్మె, ఆ సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, హామీల్లో ఒకటైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ గురించి వివరంగా ప్రభుత్వం, మంత్రి, ఐసిడిఎస్ రాష్ట్ర అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లామని చెప్పారు. అయినా ఒక్క అంశాన్నీ పరిగణలోకి తీసుకోకపోవడం అన్యాయమన్నారు. వెంటనే తమ డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం అరెస్టు చేసిన వారిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఎన్ కురుమూర్తి, నాయకులు మంజుల, నిర్మల, కమల, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ డిమాండ్‌లో 7.3 శాతం వృద్ధి

- 2033-34 నాటికి 275 మిలియన్ టన్నులు
- ఐఎస్ఎ స్టీల్ ఇన్‌ఫ్రాబిల్డ్ సమ్మిట్ ప్రారంభం

హైదరాబాద్ : వచ్చే దశాబ్దకాలంలో స్టీల్ డిమాండ్ ప్రతీ ఏడాది సగటున 5-7.3 శాతం పెరగొచ్చని అంచనా. శుక్రవారం హైదరాబాద్‌లో ఇండియన్ స్టీల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టీల్ ఇన్‌ఫ్రాబిల్డ్ రెండో ఎడిషన్ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డెలాయిట్ ఓ రిపోర్ట్‌ను ప్రవేశపెట్టింది. 2033-34 నాటికి దేశంలో 221-275 మిలియన్ టన్నుల స్టీల్ అవసరం అవుతుందని అంచనా. 2022-23లో ఉక్కు వినియోగంలో 41 శాతం వాటాతో మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్, కర్నాటక, తమిళనాడు టాప్‌లో ఉన్నాయి.

2013-14 నుంచి 2023-24 కాలంలో ప్రతీ ఏడాది స్టీల్ వినియోగంలో 5.67 శాతం చొప్పున పెరుగుదల చోటు చేసుకుంది. 2022-23లో తెలంగాణలో స్టీల్ వినియోగం ఏకంగా 15.75 శాతం పెరిగి 5,475 మిలియన్ టన్నులుగా చోటు చేసుకుందని ఈ రిపోర్ట్ వెల్లడించింది.

సెయిల్ రూ.6500 కోట్ల పెట్టుబడులు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.6500 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రభుత్వ రంగంలోని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్) సిఎండి అమరెందు ప్రకాష్ తెలిపారు. 2030 నాటికి విస్తరణ కోసం రూ.1 లక్ష కోట్ల పెట్టుబడుల వ్యయం చేయనున్నామన్నారు. ఈ సదస్సుకు ఉక్కు మంత్రిత్వ శాఖ, వరల్డ్ స్టీల్ అసోసియేషన్ మద్దతు అందిస్తున్నాయి.

కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శి నాగేంద్ర నాథ్ సిన్హా, ఐఎస్ఎ ప్రెసిడెంట్ నవీన్ జిందాల్, జెఎస్‌డబ్ల్యు స్టీల్ సిఇఒ జయంత్ ఆచార్య సహా వివిధ ఇన్‌ఫ్రా కంపెనీల ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు మీడియా అకాడమీ ఆర్థిక సాయం

హైదరాబాద్‌బ్యూరో : రాష్ట్రంలో గత కొద్ది కాలం క్రితం మరణించిన 34 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్టు మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అంతేగాక ఐదేళ్ల పాటు ప్రతి కుటుంబానికి నెలకు రూ.3000 పెన్షన్, ఎల్‌కెజి నుంచి పదవ తరగతి వరకు చదివే ఇద్దరు పిల్లలకు నెలకు రూ. 2000 ట్యూషన్ ఫీజు జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి మంజూరు చేసి నట్టు చెప్పారు. ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న, ప్రమాదానికి గురై భృతిని కోల్పోయిన జర్నలిస్టులు, ఇతర వ్యాధులకు గురైన వారికి తీవ్రతను బట్టి రూ. లక్ష చొప్పున, ఇద్దరికి రూ. 50 వేల చొప్పున మొత్తం ఐదుగురికి ఆర్థిక సాయం అందజేసినట్టు తెలియజేశారు. శుక్రవారం జరిగిన జర్నలిస్టుల సంక్షేమ నిధి సమావేశంలో సమాచార పౌర సంబంధాల కమిషనర్ పక్షాన జాయింట్ డైరెక్టర్ జగన్, మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, మేనేజర్ పిసి వెంకటేశం, అకౌంట్స్ ఆఫీసర్ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

బజాజ్ నుంచి సిఎన్‌జి బైకు విడుదల

న్యూఢిల్లీ: ప్రముఖ ఆటో దిగ్గజం బజాజ్ ఆటో ప్రపంచంలోనే తొలి సిఎన్‌జి బైకును ఆవిష్కరించింది. శుక్రవారం దీన్ని కేంద్ర రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ విడుదల చేశారు. ఫ్రీడమ్ 125 పేరుతో అందుబాటులోకి తెచ్చింది. సిఎన్‌జితో పాటు పెట్రోల్‌తో కూడా నడిచే విధంగా ట్విన్ ట్యాంక్‌ను డిజైన్ చేసింది. 125సిసి ఇంజిన్‌తో లభిస్తుంది. ఫ్రీడమ్ డిస్క్ ఎల్ఇడి, ఫ్రీడమ్ డ్రమ్ ఎల్ఇడి, ఫ్రీడమ్ డ్రమ్ వేరియంట్లలో లభించనున్న వీటి ధరలను వరుసగా రూ.1.10 లక్షలుగా, రూ.1.05 లక్షలు, రూ.95,000గా నిర్ణయించినట్లు ఆ కంపెనీ తెలిపింది. సాధారణ పెట్రోల్ బైక్‌తో పోలిస్తే 50 శాతం తక్కువ ఆపరేటింగ్ ఖర్చుతో ఈ బైక్ నడుస్తుందని ఆ కంపెనీ తెలిపింది. మహారాష్ట్ర, గుజరాత్‌లో మాత్రమే ప్రస్తుతం లభిస్తుందని.. తెలుగు రాష్ట్రాల్లో ఎప్పుడు అందుబాటులోకి తెచ్చేది స్పష్టం చేయలేదు.

ఎలక్ట్రిక్ బస్సుల డెలివరీలో 'మేఘా' విఫలం..!

- ఒప్పందంలో 10 శాతమే అందజేత
- గడువు ముగిసి ఏడాదైనా..
- బిఎంసికి వాహనాలు అందించని ఇవీట్రాన్స్

ముంబయి : మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఇఐఎల్)కు చెందిన అనుబంధ సంస్థ ఇవీట్రాన్స్ ప్రయివేటు లిమిటెడ్ గడువు సమయంలో విద్యుత్ బస్సుల డెలివరీలో విఫలం అయ్యింది. బృహన్ ముంబయి మున్సిపాల్ కార్పొరేషన్ (బిఎంసి)కు చెందిన స్వయంప్రత్తి సంస్థ బృహన్‌ముంబయి ఎలక్ట్రిక్ సప్లై అండ్ ట్రాన్స్‌పోర్ట్ (బిఇఎస్‌టి)కి ఒప్పందం ప్రకారం 2100 విద్యుత్ బస్సులను అందించాల్సి ఉండగా.. కేవలం 185 యూనిట్లను మాత్రమే డెలివరీ చేసింది.

సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా పొందిన వివరాలతో ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఓ కథనం వెలువరించింది. విద్యుత్ బస్సుల కోసం బిఎంసి రూ.493 కోట్లను బెస్ట్‌కు బదిలీ చేసింది. ఇందులో రూ.205.8 కోట్లను ఇవీట్రాన్స్‌కు అడ్వాన్స్‌గా చెల్లింపులు చేసింది. మే 2022లో ఇవీట్రాన్స్ వర్క్ ఆర్డర్‌ను సాధించింది. 2023 ఆగస్ట్ కల్లా 2100 బస్సులను అందజేయాల్సి ఉండగా.. ఏడాది గడిచిన ఇప్పటికీ 10 శాతం లోపే డెలివరీ చేయడం గమనార్హం. బిఎంసి, సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, బిఇఎస్‌టి అందించిన సమాచారం ప్రకారం.. ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు కోసం బిఇఎస్‌టికు బిఎంసి రూ.493 కోట్లను బదిలీ చేసింది. ఇందులో ఎవీట్రాన్స్‌కు రూ. 205.8 కోట్లు అడ్వాన్స్ కింద చెల్లించింది.బస్సుల డెలివరీ జాప్యం గురించి బిఇఎస్‌టి జనరల్ మేనేజర్ అనిల్ డిగ్గికర్ మాట్లాడుతూ.."బస్సులకు సంబంధించిన విడిభాగాల సరఫరాలో కొన్ని సమస్యలు నెలకొన్నాయని సరఫరాదారు పేర్కొన్నారు. తద్వారా వాటి సరఫరాలో జాప్యం జరిగింది. ఈ విషయమై మేము గతేడాది ఇవిట్రాన్స్‌కు నోటీసు పంపాము. ఆ తర్వాత కూడా నోటీసులను అందించాము." అని అన్నారు."బ్యాటరీ తయారీకి అవసరమైన భాగాలను కొనుగోలు చేయడం ప్రధాన సమస్య. మా ఇవి బస్సులలో బ్యాటరీని ఛాసిస్‌లో ఉంచారు. దీంతో తయారీ వ్యయంలో 60 శాతం దానికే వెళ్తోంది. ఇండో-చైనా ఉద్రిక్తతల కారణంగా మేము చైనా నుండి అవసరమైన ముడిసరుకును పొందలేకపోయాము. ఇది ఉత్పత్తిలో జాప్యానికి కారణమయ్యింది." అని ఇవీట్రాన్స్ ప్రతినిధి పేర్కొన్నారు. ఎలక్టోరల్ బాండ్‌ల కొనుగోలుదారుల్లో మేఘా ఇంజనీరింగ్ రెండవ స్థానంలో ఉంది. రూ.966 కోట్ల బాండ్లు కొనుగోలు చేయగా.. అందులో రూ.584 కోట్లు బిజెపికి కేటాయించిన విషయం తెలిసిందే. ఆర్‌టిఐ ప్రకారం.. 2022లో 20 బస్సులు, 2023లో 72 యూనిట్లు, ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 93 బస్సుల చొప్పున డెలివరీ అయ్యాయి. "బస్సులు దశల వారీగా వస్తున్నందున చెల్లింపులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఇవీట్రాన్స్ ఏవైనా తీవ్ర నిబంధనలను ఉల్లంఘిస్తే.. ఆ సంస్థ తమ వద్ద డిపాజిట్ చేసిన బ్యాంక్ గ్యారంటీ ఉంది. ఒప్పందంలో ఆలస్యమైన డెలివరీకి జరిమానా విధించే నిబంధన ఉంది. అయితే.. 2,100 బస్సులు మొత్తం మాకు అందిన తర్వాత మాత్రమే ఇది విధించబడుతుంది."అని బిఇఎస్‌టి అధికారి ఒక్కరు తెలిపారు.

IN THE COURT OF THE LVII ADDNL. CITY CIVIL & SESSIONS JUDGE, MAYOHALL AT BANGALORE (CCH-58)
P & SC No. 25043/2024
hearing on 02-09-2024

1. Mr. Mahaveer P. Jain, S/o Late Prakash Chand Jain and Late Kiran Bai Bora, Aged about 51 years, Residing at # 252, Seppings Road, Shivajinagar, Bangalore North, Bangalore - 560001. **...PETITIONER No.1**
2. Mrs. Priya A Rodrigues, D/o Late Prakash Chand Jain and Late Kiran Bai Bora, W/o Alwyn J Rodrigues, Aged about 47 years, Residing at # 340, 8th Cross, Shivanandha Nagar, Bangalore North, New Thippasandra, Bangalore - 560075. **....PETITIONER No.2**
3. Sudarshana Jain, D/o Late Prakash Chand Jain and Late Kiran Bai Bora, W/o Barmecha Sandeep Kumar, Aged about 44 years, Residing at 4-7-1072, Esamia Bazaar, Hyderabad, Andhra Pradesh - 500027. **...PETITIONER No.3**
AND: NIL ...RESPONDENT

PUBLIC NOTICE

Whereas the Petitioners above named have prayed to this Hon'ble Court under Sections 372 of Indian Succession Act, 1925, for permit to prove the Legal heir and Successor in favour of the Petitioner No.1, in respect of succession to Grant a Succession Certificate in favour of the Petitioner No.1 herein- Mr. Mahaveer P Jain to succeed to i) To operate Joint SB Account in Vijaya Bank, now it is Bank of Baroda, Infantry Road, B'lore, as legal heirs of Late Kiran Bai Bora, SB A/c No: 7379010004462, ii) Grant such other reliefs as deemed appropriate in the circumstances of the case.
Interested parties are hereby informed to appear before this Court **on 02-09-2024 at 11 a.m.** to show cause against the Petitioners, failing which the above Petition will be heard & determined in your absence.
Given under my hand and seal of the Court, this 5th day of July 2024.

By Order of Court, Deputy Registrar,
City Civil Court, Mayo Hall Unit, Bengaluru
Address for Service : **ANANDA .D.B.,** Advocate No.201, 2nd Floor, PV Arcade Sampige Road, 7th Cross, Malleshwaram, Bangalore-560003.

SUIT SUMMONS
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
O.S.No.576 of 2015

Between:
Bucchammagari Janabai **... Plaintiff**
AND
Durgam Venkataswamy& others **... Defendants**
To
1. Yenagandla Krishna Goud S/o Late Y.Dasharatha, (Defendant No.35) Aged 45 years, Occ: Pvt. Employee, R/o 8-3-228-1280, Jawahernagar, Earragadda, Hyderabad.
2. Yenagandla Srinivas Goud S/o Late Y.Dasharatha, (Defendant No.36) Aged 43 years, Occ: Pvt. Employee, R/o 8-3-228-1280, Jawahernagar, Earragadda, Hyderabad.
3. Yenagandla Renuka W/o Late Y. Prasad Goud. (Defendant No.37) Aged 32 years, Occ: Housewife, R/o 8-3-228-1280, Jawahernagar, Earragadda, Hyderabad.
4. Yenagandla Vikas S/o Late Y. Prasad Goud. (Defendant No.38) Aged 8 years, Occ: Student, R/o 8-3-228-1280, Jawahernagar, Earragadda, Hyderabad.
Rep. by his mother Yenagandla Renuka W/o Late Y. Prasad Goud. Aged 32 years, Occ: Housewife, R/o 8-3-228-1280, Jawaher nagar, Earragadda, Hyderabad.
5. Yenagandla Swetha W/o Late Y. Devender Goud. (Defendant No.39) Aged 37 years, Occ: Housewife, R/o 8-3-228-1280, Jawahernagar, Earragadda, Hyderabad.
6. Yenagandla Vishal S/o Late Y. Devender Goud. (Defendant No.40) Aged 8 years, Occ: Student, R/o 8-3-228-1280, Jawahernagar, Earragadda, Hyderabad.
7. Yenagandla Vyshali D/o Late Y. Devender Goud. (Defendant No.41) Aged 6 years, Occ: Student, R/o 8-3-228-1280, Jawahernagar, Earragadda, Hyderabad. Defendant No.40 & 41 Rep. by their mother Yenagandla Swetha (Defendant No.39)
8. Bandi Balamani W/o Shekar Goud, (Defendant No.42) Aged 51 years, Occ: Housewife, R/o 1-22/1, Girmapur village, Medchal Mandal, Medchal-Malkajgiri District.
9. R. Aruna W/o R. Ramulu, Aged 45 years, (Defendant No.43) Occ: Housewife, R/o 1-11-293/2, Baghavanthapur, Prakash Nagar, Begumpet, Hyderabad.
10. Attelly Venkatesh S/o Late Balraj. (Defendant No.44) Aged 40 years, Occ: Agriculture, R/o 1-96, Kandlakoi Village, Medchal Mandal, Medchal-Malkajgiri District.
11. Attelly Varamma W/o Late Attelly Narsing Rao. (Defendant No.45) Aged 45 years, Occ: Housewife, R/o 1-96, Kandlakoi Village, Medchal Mandal, Medchal-Malkajgiri District.
12. Attelly Bhargav S/o Late Attelly Narsing Rao. (Defendant No.46) Aged 21 years, Occ: Student, R/o 1-96, Kandlakoi Village, Medchal Mandal, Medchal-Malkajgiri District.
13. Attelly Sirisha D/o Late Attelly Narsing Rao. (Defendant No.47) Aged 19 years, Occ: Student, R/o 1-96, Kandlakoi Village, Medchal Mandal, Medchal-Malkajgiri District.
14. D. Sushila W/o Late Rajaiah, aged about 60 years, (Defendant No.48) Occ: Household, R/o H.No.3-29, Dulpally Village, Dundigal Mandal, Medchal District.
15. D. Jainath S/o Late Rajaiah, aged about 39 years, (Defendant No.49) Occ: Pvt Job, R/o H.No.3-29, Dulpally Village, Dundigal Mandal, Medchal District.
16. D. Naveen S/o Late Rajaiah, aged about 37 years, (Defendant No.50) Occ: Business, R/o H.No.3-29, Dulpally Village, Dundigal Mandal, Medchal District.
17. P.Deepa, aged about 41 years, Occ: Household, (Defendant No.51) R/o Flat No.305, Saket Apartment, Kapra, Keesara Mandal, Medchal District
18. T. Santoshi W/o Prashanth, aged about 40 years, (Defendant No.52) Occ: Household, R/o Flat No.201,2 nd Floor, SHR Apex Apartment, Dhamaiguda, Keesara Mandal, Medchal District
19. D.Chandrakala W/o Late Bhikshapathi, (Defendant No.53) aged abot 43 years, Occ: Household, R/o H.No.3-29/1, Dulpally Village, Dundigal Mandal, Medchal District.
20. D.Shyam Sundar S/o Late Bhikshapathi, (Defendant No.54) aged abot 20 years, Occ: Student, R/o H.No.3-29/1, Dulpally Village, Dundigal Mandal, Medchal District.
21. D.Sai Sundar S/o Late Bhikshapathi, (Defendant No.55) aged abot 19 years, Occ: Student, R/o H.No.3-29/1, Dulpally Village, Dundigal Mandal, Medchal District.
22. D.Shirisha D/o Late Bhikshapathi, (Defendant No.56) aged abot 18 years, Occ: Student, R/o H.No.3-29/1, Dulpally Village, Dundigal Mandal, Medchal District.
23. Mandala Shankaraiah S/o Late Malla Goud, (Defendant No.57) aged about 68 years, Occ: Agriculture, R/o H.No. 2-29, Gundla Pochampally Village, Medchal Mandal, Medchal District
24. M. Rajeshwar S/o Shankaraiah, (Defendant No.58) aged about 36 years, Occ: Business, R/o H.No. 2-29, Gundla Pochampally Village, Medchal Mandal, Medchal District.
25. M. Narayana S/o Shankaraiah, (Defendant No.59) aged about 34 years, Occ: Business, R/o H.No. 2-29, Gundla Pochampally Village, Medchal Mandal, Medchal District.
26. M. Lingamaiah S/o Shankaraiah, (Defendant No.60) aged about 32 years, Occ: Business, R/o H.No. 2-29, Gundla Pochampally Village, Medchal Mandal, Medchal District.
... Defendants No. 35 to 60

WHEREAS the plaintiff has filed the above suit for Partition and Separate Possession against you and some others, as you evading service of Summons in the above suit addressed to you, as such the Hon'ble Court was pleased to order service of summons by way of this publication. Therefore, please take summons in O.S.No.576 of 2015, said case is now stands posted to 18/07/2024 at 10.30 a.m. for your appearance in the above Court. In default thereof, the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)

VENKATESH DESHPANDE
HARINI B.S.N.
Advocates
Office.
2-1-514/4/1, Nallakunta,
Hyderabad.

విద్యార్థులను ఓదారుస్తున్న టీచర్

ప్లీజ్ టీచర్.. మీరు వెళ్లొద్దు..

బదిలీపై వెళ్తున్న టీచర్‌ను హత్తుకుని ఏడ్చిన విద్యార్థులు

వారిని ఓదార్చుతూ భావోద్వేగానికి గురైన ఉపాధ్యాయురాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఓ టీచర్ విద్యార్థుల మనసు గెలుచుకున్నారు. ఆమె బదిలీపై వెళ్తుంటే బోరున ఏడ్చేశారు.. ప్లీజ్ టీచర్.. మీరు వెళ్లొద్దంటూ చుట్టేసుకున్నారు. ఈ ఘటన నల్లగొండ జిల్లాలో జరిగింది. నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం ఇబ్రహీంపేట ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఓరుగాల సరిత 12 ఏండ్లు పనిచేశారు. విద్యార్థుల, గ్రామస్తుల అభిమానం పొందారు. తన సొంత డబ్బులతో విద్యార్థులకు దుస్తులు, నోట్ పుస్తకాలు, పరీక్ష సామగ్రి, పెన్నులు పంపిణీ చేసి వారి చదువుకు ప్రోత్సాహాన్నిచ్చేవారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా, ఉత్తమ కవయిత్రిగా పలు అవార్డులు అందుకున్న సరిత విద్యార్థుల పట్ల ఎంతో శ్రద్ధ తీసుకునేవారు. ఆమె శుక్రవారం బదిలీపై అనుముల మండలం కొత్తపల్లి పాఠశాలకు వెళుతుంటే.. వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో విద్యార్థులందరూ ఆ టీచర్‌ను చుట్టుముట్టి "మీరు వెళ్లొద్దు టీచర్.. ఇక్కడే ఉండండి.." అంటూ కన్నీటిపర్యంత మయ్యారు. వారిని ఓదార్చుతూనే టీచర్ కూడా భావోద్వేగానికి గురయ్యారు. అదే క్రమంలో మిగతా ఉపాధ్యాయులు కూడా కంటతడి పెట్టారు.

మియాపూర్‌లో దారుణం

- అడగకుండా నీళ్లు తాగాడని వ్యక్తిని కొట్టి చంపిన హోటల్ సిబ్బంది

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రంగారెడ్డి జిల్లా మియాపూర్‌లో దారుణం జరిగింది. శుక్రవారం ఓ హోటల్‌లో అడగకుండా నీళ్లు తాగాడని ఓ వ్యక్తిని సిబ్బంది కొట్టి చంపారు. సిఐ రామలింగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా టెక్మల్ మండలం బోడ గట్టుకు చెందిన చాకలి సాయిలు (30), మీనా దంపతులు బీరంగూడలో ఉంటున్నారు. మియాపూర్‌లో ఇసుక లారీల అన్ లోడ్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. శుక్రవారం కూడా ఇసుక ఖాళీ చేయడానికి వచ్చిన సాయిలు.. పక్కనే ఉన్న హోటల్‌లో నీరు తాగేందుకు వెళ్లాడు. అడగకుండా నీరు తాగాడని సాయిలుతో హోటల్ సిబ్బంది ఘర్షణకు దిగారు. ఆగ్రహంతో వారంతా సాయిలుపై దాడి చేశారు. గొంతుకు టవల్ బిగించడంతో సాయిలు అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు డయల్ 100కు ఫోన్ చేయగా.. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ తెలిపారు.

కరెంటు బిల్లులపై క్యూఆర్ కోడ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కరెంటు బిల్లుల చెల్లింపును మరింత సులభతరం చేయాలని తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) నిర్ణయించినట్టు సమాచారం. అందుకోసం ఇకపై ప్రతినెలా వినియోగదారులకు ఇచ్చే కరెంటు బిల్లులపై క్యూఆర్ కోడ్ ముద్రించాలని అధికారులు భావిస్తున్నారు. ఇటీవల క్రెడిట్ కార్డులు, బ్యాంకుల మొబైల్ యాప్‌ల ద్వారా బిల్లు చెల్లింపులను నిలిపివేసిన విషయం తెలిసిందే. రిజర్వుబ్యాంకు కొత్త నియమ నిబంధనల ప్రకారం డిస్కంలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. కరెంటు బిల్లుల్ని ఈనెల నుంచి సంస్థ వెబ్‌సైట్ లేదా టీ-వాలెట్ ద్వారా మాత్రమే స్వీకరిస్తామని డిస్కంలు తెలిపాయి. మొబైల్ యాప్‌లు, క్రెడిట్ కార్డులు వంటి థర్డ్‌పార్టీ పేమెంట్స్ నిలిపివేసినా, బిల్లు చెల్లింపులపై ఆ ప్రభావం ఏమీ పడలేదని టిజిఎస్‌పిడిసిఎల్ ఉన్నతాధికారులు తెలిపారు. ఈనెలలో ఇప్పటివరకు 1.20 లక్షల మంది వినియోగదారులు బిల్లు చెల్లింపులు చేశారని వివరించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో బిల్లు చెల్లింపుల్లో జాప్యాన్ని నివారిస్తూ, వినియోగదారులకు మరింత సులభమైన, సౌకర్యవంతమైన పద్ధతిలో కరెంటు బిల్లుపైనే క్యూఆర్ కోడ్ ముద్రించాలని నిర్ణయించినట్టు తెలిసింది. వినియోగదారులు తమ మొబైల్ ఫోన్ ద్వారా ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, సులభంగా బిల్లులు చెల్లించవచ్చని అధికారులు చెప్తున్నారు. ఈ తరహా బిల్లులు ఆగస్టు ఒకటి నుంచి జారీచేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికోసం బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. అయితే డిస్కంలు ఈ తరహా క్యూఆర్ కోడ్ పేమెంట్స్‌ను ఇంటిగ్రేటెడ్ కస్టమర్ సర్వీస్ సెంటర్లలో ఎస్టిమేషన్ పేమెంట్స్‌తో పాటు కొన్ని రకాల బిల్లు చెల్లింపులను స్వీకరిస్తున్నాయి.

ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డిని చేర్చుకోవద్దు

- గాంధీభవన్ వద్ద గద్వాల కాంగ్రెస్ కార్యకర్తల ధర్నా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గద్వాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని చేర్చుకోవద్దంటూ ఆ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ మెట్లపై ధర్నా నిర్వహించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం కలిగించిన ఆయన్ను పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బండ్ల కుటుంబం, బంగ్లా కుటుంబం (డికె అరుణ)తో సనిహిత్నంగా ఉంటూ కాంగ్రెస్ అభ్యర్థి సరితమ్మను ఓడించారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ను ఓడించేందుకు బిఆర్ఎస్, బిజెపి ఒక్కటయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె మోహన్‌రావు, ఎస్‌పి ఎ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంకా ప్రజలను మభ్యపెట్టడమేనా? : మధుయాష్కీగౌడ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఓటమిపై ఆత్మ విమర్శ చేసుకోకుండా కెసిఆర్ ఇంకా ప్రజలను మభ్యపెడుతున్నారని పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలోనే బిఆర్ఎస్‌కు దిక్కులేదు. ఇక మహారాష్ట్రతోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ పార్టీని నడిపిస్తానంటూ చెప్పిన కెసిఆర్ బోల్తాపడ్డారు' అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ఓడిపోవడం వల్ల ఇతర రాష్ట్రాల ప్రజలు బాధపడుతున్నారంటూ కెసిఆర్ వ్యాఖ్యానించడాన్ని ఆయన తోసిపుచ్చారు.

భూబ్యాంకు ఏర్పాటు చేయాలి.. పేదలకు పంచాలి

- భూమిని అమ్మి పాలనంటే లోపభూయిష్టమే
- గృహవసతి లేని పేదలందరికీ ఇండ్లివ్వాలి
- నాలుగైదేళ్లలో ప్రభుత్వ ప్రైమరీ స్కూళ్లు కనుమరుగయ్యే ప్రమాదం
- వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి
- రోడ్లు, ప్రాజెక్టుల్లో పేదల భూములే ఎందుకు గుంజుకోవాలి?
- వందల ఎకరాలున్నవారివి, ప్రజాప్రతినిధులవి తీసుకోవాలి : మల్లారెడ్డి

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సారంపల్లి మల్లారెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని ప్రభుత్వ, ఉపయోగంలో లేని భూములను గుర్తించి భూ బ్యాంకు ఏర్పాటు చేయాలనీ, అర్హతల ఆధారంగా గుంటెడు భూమి కూడా లేని పేదలకు పంచాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. వ్యవసాయ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 'వ్యవసాయ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలు-అమలు తీరు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ..ఎక్కడైనా భూములను అమ్మి పాలన చేస్తామంటే అంతకంటే లోపభూయిష్టమైన పాలన మరొకటి ఉండదని విమర్శించారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతున్న కొద్దీ పేదలకు విద్య అందటం కష్టమవుతుందనీ, అది మరింత ఖరీదైపోతుందని హెచ్చరించారు. విద్యావ్యవస్థ ఇలాగే ఉంటే మరో నాలుగైదేళ్లలో రాష్ట్రంలో ప్రభుత్వ ప్రైమరీ స్కూళ్లు ఉండవేమో అన్న ఆందోళన కలుగుతున్నదన్నారు. ఉన్నతవిద్యాసంస్థలు కూడా ప్రయివేటు వర్సిటీల గుప్పిట్లోకి వెళ్తున్న తీరు పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. చదువే సామాజిక, ఆర్థిక అంతరాలను తొలగించే ఆయుధమనీ, అలాంటి ఆయుధాన్నే లేకుండా చేయాలనే కుట్రలో భాగంగానే ఇది జరుగుతోందని వాపోయారు. పిల్లల మెదళ్లలోకి చదువు'కొనడం' మన స్తోమత కాదు అనే దాన్ని క్రమంగా ఈ సమాజం ఎక్కిస్తున్న తీరును వివరించారు. ప్రభుత్వ విద్యావ్యవస్థ పరిరక్షణ కోసం క్షేత్రస్థాయిలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేయాలనీ, ఆ సంఘం పోరాట కార్యాచరణలో ఇది ఒక ఎజెండాగా మారాలని చెప్పారు. వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటాలకు తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని భరోసానిచ్చారు. రాష్ట్రంలో ఆయా ప్రాంతాల్లో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న పేదలందరికీ ఇళ్ల పట్టాలివ్వాలని, ఇంటి నిర్మాణం కోసం రూ.ఐదు లక్షల సహాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నివాసయోగ్య ప్రాంతాల్లో భూ బ్యాంకును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏఐకేఎస్ జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ కార్మికులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. తెలంగాణలోని 52 శాతం మందికి భూమి లేదనే విషయాన్ని ఎత్తిచూపారు. పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలకు గుంటెడు భూమి కూడా ఇవ్వలేదనీ, అసైన్డ్, ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతం అయ్యాయని విమర్శించారు.రోడ్లు, ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల భూములు ఎందుకు పోవడం లేదు? పేదల భూములను ఎందుకు లాక్కుంటున్నారు? అన్న ధర్మసందేహాన్ని వ్యక్తం చేశారు. మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు ఆక్రమించిన భూములను గుర్తించి పేదలకు పంచాలనే డిమాండ్‌తో ముందుకెళ్లాలని వ్యవసాయ కార్మిక సంఘానికి సూచించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు మాట్లాడుతూ..మహిళలకు ప్రతి నెలా రూ.2,500, రూ.500కే గ్యాస్ సిలిండర్, కొత్తరేషన్‌కార్డులిచ్చి మినీ సూపర్ మార్కెట్ల ద్వారా సన్నబియ్యం ఇస్తామన్న హామీలను నెరవేర్చాలని కోరారు. వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షల సాయం, ఎస్సి, ఎస్టిలకైతే అదనంగా మరో లక్ష రూపాయల హామీని నెరవేర్చాలని విన్నవించారు. ఉపాధి హామీ పనులను 150 రోజులకు పెంచి రోజుకు రూ.400 వేతనం ఇవ్వాలనీ, పట్టణ ప్రాంతాల్లోనూ చట్టాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. పోడు, అసైన్డ్ భూములున్న వారికి పట్టాలివ్వాలని, ప్రభుత్వం గుంజుకున్న ఎస్సి, ఎస్టి, అసైన్డ్ భూములను తిరిగి అసైన్డ్ దారులకు అప్పగించాలని కోరారు. భూపోరాటాలు, గుడిసెల పోరాటాల్లో పేదలపై నమోదైన కేసులను ఎత్తేయాలని కోరారు. ప్రభుత్వ వాగ్దానాల అమలు కోసం క్షేత్రస్థాయిలో పోరాటాలను ఉధృతం చేస్తామని చెప్పారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వ్యకాస జాతీయ కమిటీ సభ్యులు నారి ఐలయ్య, పొన్నం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి జగన్, రాష్ట్ర నాయకులు అంజయ్య, గోపాల్, ఆంజనేయులు, సరోజ, లింగస్వామి, ప్రజాసంఘాల నాయకులు శ్రీరాంనాయక్ (గిరిజనసంఘం), కోటరమేశ్ (డివైఎఫ్ఐ), వంగూరురాములు (సిఐటియు) పాల్గొన్నారు.

నేనూ, మా అమ్మా పార్టీ మారే ప్రసక్తే లేదు

- పటోళ్ల కార్తీక్‌రెడ్డి

ప్రజాశక్తి -హైదరాబాద్‌బ్యూరో

'నేనూ, మా అమ్మ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పార్టీ మారే ప్రసక్తే లేదు' అని బిఆర్ఎస్ నేత పటోళ్ల కార్తీక్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర రాజకీయాల్లో చిత్రవిచిత్రాలు జరుగుతున్నాయనీ, బిజెపి, కాంగ్రెస్ మధ్య అక్రమ పొత్తు కొనసాగుతున్నదని విమర్శించారు. ఆ రెండు పార్టీలూ కలిసి తెలంగాణ సంపదను అమ్మేస్తున్నాయని, సింగరేణి గనులను వేలం వేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వేసిన విద్యుత్ కమిషన్‌ను బిజెపి సపోర్టు చేస్తూ కెసిఆర్‌ను టార్గెట్ చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్‌పై గెలిచిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఖమ్మం తెలుగుదేశం కార్యాలయంలో సంబురాలు చేసుకోవడమేంటని నిలదీశారు. కాంగ్రెస్, బిజెపి కలిసి పనిచేస్తున్నాయని చెప్పడానికి ఇంతకంటే ఏం నిదర్శనం కావాలని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్, టిడిపి, బిజెపి కలిసి పనిచేయాలని రాహుల్‌గాంధీ సూచించినట్టుందని ఎద్దేవా చేశారు. తెలంగాణకు కవచం లాంటి పార్టీ బిఆర్ఎస్ అని, రాష్ట్ర ప్రయోజనాల కోసం కొట్లాడుతోందని చెప్పారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామంటున్న రాహుల్‌గాంధీకి అందులోని పదో షెడ్యూల్ ప్రకారం పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించొద్దని తెలియదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్షంలో కూర్చోబెట్టడం ఖాయమన్నారు.

అంగన్‌వాడీల అరెస్టును ఖండిస్తున్నాం : సిఐటియు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద టీచర్లకు రెండు లక్షల రూపాయలు, హెల్పర్లకు లక్ష రూపాయలవ్వాలనీ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ నెంబర్ 10ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కొడంగల్‌లో సిఎం రేవంత్‌రెడ్డి ఇంటి వద్ద నిరసనకు ప్రయత్నించిన అంగన్‌వాడీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండించింది. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. శుక్రవారం ఈ మేరకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. కొడంగల్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్లపైనా, హెల్పర్లపైనా పోలీసులు దాడి చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. పోలీసుల అత్యుత్సాహంతో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు నర్సమ్మతో పలువురు టీచర్లు, హెల్పర్లు, సిఐటియు నాయకులకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. పోలీసుల దౌర్జన్యాన్ని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అతి తక్కువ డబ్బులిచ్చి 65 ఏళ్లు దాటిన అంగన్‌వాడీ టీచర్లను, హెల్పర్లను పంపాలనే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు. లేదంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఆర్‌టిసి బస్సులో ఆడబిడ్డకు జన్మనిచ్చిన మహిళ

- పురుడు పోసిన మహిళా కండక్టర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ గర్భిణి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. బస్సులో పురిటి నొప్పులతో బాధపడుతున్న ఆ మహిళను గమనించిన కండక్టర్ మహిళా ప్రయాణికుల సహాయంతో పురుడు పోసి మానవత్వం చాటుకున్నారు. వివరాలిలా ఉన్నాయి.. హైదరాబాద్ ముషీరాబాద్ డిపోకు చెందిన 1 జెడ్ రూట్ బస్సులో శుక్రవారం ఉదయం శ్వేతా రత్నం అనే గర్భిణి ఆరాంఘర్‌లో ఎక్కింది. బహదూర్‌పూరా వద్దకు రాగానే ఆమెకు పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. గమనించిన కండక్టర్ ఆర్.సరోజ అప్రమత్తమై మహిళా ప్రయాణికుల సహాయంతో సాధారణ ప్రసవం చేశారు. ఆమె పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం మెరుగైన వైద్యం కోసం అదే బస్సులో సమీపంలోని పేట్లబుర్జ్ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. బస్సులోనే కాన్పు చేసి మానవత్వం చాటుకున్న కండక్టర్ సరోజతో పాటు మహిళా ప్రయాణికులకు టిజిఎస్‌ఆర్‌టిసి ఎండి విసి సజ్జనార్ అభినందనలు తెలిపారు. సకాలంలో స్పందించడం వల్లే తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని చెప్పారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు సేవా స్ఫూర్తిని ఆర్‌టిసి సిబ్బంది చాటుతుండడం ప్రశంసనీయమని అన్నారు.

గురుకుల హాస్టల్లో దారుణం

- టెన్త్ విద్యార్థులపై ఇంటర్ విద్యార్థుల దాడి
- అర్ధరాత్రి పోలీస్ స్టేషన్‌కు పరిగెత్తిన విద్యార్థులు
- విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన నైట్ స్టే అధికారి, వాచ్‌మెన్‌కు మెమోలు

విద్యార్థులను విచారిస్తున్న టీచర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్లో ఘర్షణ జరిగింది. అర్ధరాత్రి అల్లరి చేస్తున్నారనే నేపంతో పదో తరగతి విద్యార్థులపై ఇంటర్ విద్యార్థులు విచక్షణారహితంగా దాడి చేశారు. దాంతో బాధిత విద్యార్థులు అర్ధ రాత్రి వేళ పోలీసు స్టేషన్‌కు పరిగెత్తారు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో గురువారం అర్ధరాత్రి జరిగింది. వివరాలిలా ఉన్నాయి..

గురుకుల పాఠశాల పదో తరగతి విద్యార్థులు రాత్రి తరగతి గదిలో చదువుకుంటున్నారు. అయితే, అదే హాస్టల్లో ఉంటున్న ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కొందరు.. టెన్త్ విద్యార్థులను అల్లరి చేస్తున్నారనే నెపంతో బెల్టులు, కర్రలతో విచక్షణారహితంగా కొట్టారు. ఆ దెబ్బలకు తట్టుకోలేక వారు ప్రహరీ దూకి పరిగెత్తుకుంటూ సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు.

బాధ్యులపైన శాఖాపరమైన చర్యలు ప్రిన్సిపల్ బి అశోక్ బాబు

పదో తరగతి విద్యార్థులపై దాడి జరిగింది వాస్తవమేనని ప్రిన్సిపల్ అశోక్‌బాబు అన్నారు. కొందరు విద్యార్థులు గాయపడ్డారని తెలిపారు. దాడి చేసిన ఇంటర్ విద్యార్థులపై చర్యలు తీసుకుంటామని, వారిని కళాశాల నుంచి బయటికి లేదా వేరే కళాశాలకు పంపించడానికి ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తున్నట్టు చెప్పారు. విధుల్లో ఉండి నిర్లక్ష్యం వహించిన నైట్ స్టే అధికారి పాము కృష్ణమూర్తి, వాచ్‌మెన్ లక్ష్మణ్‌కు మెమో జారీ చేస్తున్నట్టు తెలిపారు.

పాఠశాలను సందర్శించిన ఆర్‌సిఒ

రివిజినల్ కోఆర్డినేటర్ నిర్మల పాఠశాల, హాస్టల్‌ను సందర్శించి ఇరువురు విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఘటనపై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోవర్ధన్‌రెడ్డికి సిఎం రేవంత్‌రెడ్డి నివాళులు

- కుటుంబానికి అండగా ఉంటానని భరోసా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గుండెపోటుతో మృతిచెందిన కోస్గి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల గోవర్ధన్‌రెడ్డి (50) కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మరణ వార్త తెలియగానే శనివారం ముఖ్యమంత్రి కొడంగల్ నియోజకవర్గం కోస్గికి వచ్చారు. గోవర్ధన్ మృతదేహంపై పుష్పగుచ్చాలు పెట్టి నివాళులు అర్పించారు. ఈ క్రమంలో మృతుని తల్లి, భార్య సరిత రేవంత్ రెడ్డి కాళ్లపై పడి బోరున ఏడ్చారు. దాంతో వారిని ఓదార్చిన సిఎం.. 'మీకు ఏ ఆపద వచ్చినా.. నేను సహాయ సహకారాలు అందిస్తాను. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాను" అని వారికి భరోసా కల్పించారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, కొడంగల్ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, ఎస్‌పి యోగేష్ గౌతమ్, కలెక్టర్ మమాంక్ మిట్టల్ తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జా చేసి బిఆర్ఎస్ కార్యాలయ నిర్మాణం

- ఆ స్థలానికి ఎలాంటి అనుమతుల్లేవు
- తప్పనిసరిగా దాన్ని కూలగొడతాం
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హన్మకొండ బాలసముద్రంలో అక్రమంగా నిర్మించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని కచ్చితంగా కూలగొడతామని, ఎలాంటి అనుమతుల్లేకుండా నిర్మించారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హన్మకొండలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులకు మతిభ్రమించిందని, వారు చేసిన అక్రమాలను నెగ్గించుకునేందుకు పిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ భవనం ఇటుక తీస్తే గాంధీ భవన్ కూలుస్తామని కారు కూతలు కూసిన వారు.. మొనగాళ్లయితే గాంధీ భవన్‌ను టచ్ చేయాలని సవాల్ విసిరారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అక్రమాలన్నీ ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయన్నారు. నర్సంపేటలో ఏం చేయలేని పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇక్కడికి వచ్చి ఏం చేస్తారని, ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పినా ఇంకా బుద్ధి రాలేదని అన్నారు. తాను వాళ్లలా గాలి మాటలు మాట్లాడటం లేదని, అన్ని ఆధారాలూ ఉన్నాయని అన్నారు. బిఆర్ఎస్‌కు ఆ స్థలాన్ని కేటాయించలేదని, ప్రెస్‌క్లబ్ వెనకాల ఉన్న స్థలం ఇస్తే వారు మార్పు కోసం లెటర్ పెట్టారని తెలిపారు. గత ప్రభుత్వం కేవలం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు మాత్రమే స్థలం కేటాయించుకుందని, హన్మకొండలో ప్రెస్‌క్లబ్ వెనకాల ప్రభుత్వం కేటాయిస్తే అక్కడ వాస్తు లేదని ప్రారంభోత్సవానికి ఒకరోజు ముందే వదిలేశారని తెలిపారు. క్యాంప్ ఆఫీసు పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ఆ భూమిలో ఎలాంటి అనుమతి లేకుండా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మించారని చెప్పారు. ఇప్పటి వరకు ఆ కార్యాలయ భవనానికి ఎలాంటి అనుమతీ లేదని, విద్యుత్ బిల్లు, ఇంటి నెంబర్ ఏదీ లేదని వివరించారు. జిడబ్ల్యుఎంసి అధికారులు కార్యాలయానికి నోటీసులు జారీ చేస్తే ఎందుకు అనుమతి పత్రాలు చూపడం లేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, తెలంగాణ ఉద్యమకారులు రహిమున్నీసా బేగం, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, పిసిసి సభ్యులు నమిండ్ల శ్రీనివాస్, మాజీ మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, బంక సరళ, పల్లకొండ సతీష్, గుంటి స్వప్న ఉన్నారు.

పార్థీ గ్యాంగ్‌పై పోలీసుల పంజా

- కొంత కాలంగా దోపిడీలకు పాల్పడుతున్న గ్యాంగ్
- ఛేజ్ చేసి పట్టుకున్న పోలీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కొంతకాలంగా దోపిడీలకు పాల్పడు తున్న పార్థీ గ్యాంగ్‌పై పోలీసులు పంజా విసిరారు. ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తూ పోలీసులకు సవాలు విసురుతూ కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ఆ గ్యాంగ్‌లోని నలుగురిని నల్లగొండ, రాచకొండ పోలీసులు కలిసి ఎట్టకేలకు పట్టుకున్నారు. వారిని పట్టుకునే క్రమంలో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. ఈ ఘటన హైదరాబాద్ పెద్ద అంబర్‌పేట పరిసరాలలో శుక్రవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

కొన్ని రోజులుగా జాతీయ రహదారిపై పార్కింగ్ వాహనాలే లక్ష్యంగా వరుస చోరీలు జరుగుతున్నాయి. దాంతో నల్లగొండ జిల్లా పోలీసులు అప్రమత్తమై నిఘా పెట్టారు. ఆ జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ నాలుగు స్పెషల్ టీంలను ఏర్పాటు చేశారు. విశ్వసనీయమైన సమాచారం మేరకు శుక్రవారం తెల్లవారుజామున రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్, పెద్ద అంబర్‌పేట, ఔటర్ రింగ్ రోడ్, టోల్ ప్లాజా వద్ద పోలీసు బృందాలు తనిఖీలు చేపట్టాయి. ఈ క్రమంలో పార్థీ గ్యాంగ్‌ను గుర్తించిన పోలీసులు పట్టుకునేందుకు ప్రయత్నించారు. దాంతో దొంగల ముఠా పారిపోతుండగా పోలీసులు వెంబడించారు. దొంగలు రాచకొండ కమిషనరేట్ పరిధిలోకి వచ్చాక స్థానిక పోలీసులను అప్రమత్తం చేశారు. పెద్ద అంబర్‌పేట సమీపంలోని ఓఆర్ఆర్ వద్దకు గ్యాంగ్ సభ్యులు రాగానే రాచకొండ, నల్లగొండ పోలీసులు వారిని పట్టుకునేందుకు యత్నించారు. ఈ క్రమంలో దుండగులు కత్తులతో ఎదురుదాడి చేశారు. దాంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. గ్యాంగ్‌లోని కొంతమంది పరారు కాగా.. నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని ప్రత్యేక పోలీసు వాహనంలో నల్లగొండకు తరలించారు. తప్పించుకున్న ముఠా సభ్యుల కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.

ఇక ఒఆర్ఆర్ వెలుపల ఫార్మా క్లస్టర్లు

- ఔషధ ఎగుమతులకు హైదరాబాద్ కేంద్రం
- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్ : ఫార్మా రంగానికి సంబంధించిన క్లస్టర్లను ఇకపై ఒఆర్ఆర్ వెలుపల ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాన్ఫరెన్స్‌లో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. నగరం నుంచి పెద్దఎత్తున విదేశాలకు ఔషధాల ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. రోగ్య సంరక్షణకు ఫార్మా పరిశ్రమ వెన్నుముక లాంటిదన్నారు. రోగుల భద్రత, ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో ఫార్మ రంగానిది కీలకపాత్ర అన్నారు. అత్యధిక నాణ్యతతో జనరిక్ మెడిసిన్ ఉత్పత్తి చేసి ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి చేస్తూ తెలంగాణ గుర్తింపు సాధించిందన్నారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ కేంద్రంగా మారిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. వైఎస్ఆర్ హయాంలో ఒఆర్ఆర్ నిర్మించడంతో హైదరాబాద్‌కు ఎన్నో ఐటి పరిశ్రమలు వచ్చాయని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణం కూడా చేపట్టాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు తగిన ప్రాధాన్యం ఇస్తామన్నారు.